క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో బుధవారం మధ్యాహ్నం 1.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటలకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఏఈ శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్లకు ఇరువైపులా పెరిగిన చెట్ల తొలగిస్తున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామన్నారు. పట్టణ వినియోగదారులు అధికారులకు సహకరించాలన్నారు.

నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలి



వినతిపత్రం ఇస్తున్న యూటీఎఫ్ నాయకులు

రామన్నపేట : ప్రభుత్వ పాఠశాలలకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్ అన్నారు. మంగళవారం టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సిలువేరు అనిల్‌కుమార్, మంకాల కుమారస్వామి, పల్లె మోహన్‌రెడ్డి, సోమిరెడ్డి, కట్ట కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోవధను అరికట్టాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మోత్కూరు : గోవధను అరికట్టాలని కోరుతూ బీజేపీ పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఎస్‌ఐ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో కొంత మంది గోవులను హత్య చేసి వాటి మాంసం అమ్ముతున్నారన్నారు. గోవధ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట బీజేపీ నాయకులు ముత్తినేని తిరుమలేష్, జినుకల దశరథ, అన్నెపు సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

భువనగిరి : పట్టణంలోని సంధ్య నర్సింగ్ హోమ్ వద్ద జై భీమ్ ఆటో డ్రైవర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్ ఈరపాక నర్సింహ, రాయల్ డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకులు షఫీ, జై భీమ ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడు కర్తాల శ్రీనివాస్, కొమ్ము జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని పహిల్వాన్‌పురం గ్రామానికి చెందిన బండారి శ్రీరాములు అనారోగ్యంతో బాధపడుతూ ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మంగళవారం ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.20 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు.

మోటకొండూర్: మండలంలోని చందపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యా వలంటీర్ నియామకం కోసం మంగళవారం రాగిరి సతీష్ ఆయన తండ్రి రాగిరి సంజీవ జ్ఞాపకార్థం రూ.25వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీపతి నరేందర్, టీచర్లు మాదూరి విజయ, మనుశ్రీ ఉన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కనుముకుల గ్రామానికి చెందిన దేవరపల్లి మోహన్‌రెడ్డి ఇటీవల మృతిచెందాడు. మంగళవారం గ్రామానికి చెందిన మంటిపల్లి ఐలయ్య యాదవ్ మృతుడి కుటుంబాన్ని పరా మర్శించి రూ.5వేల ఆర్థికసాయాన్ని అందజేశారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన చేపూరి వెంకటేశ్వర్లు కుటుంబాన్ని మంగళవారం వాట్సాప్ గ్రూప్ సభ్యులు పరామర్శించారు. వాట్సాప్ గ్రూప్ ద్వారా సేకరించిన రూ. 66,300లు, 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు జన్నాయికోడె నగేష్, యాస లక్ష్మారెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ గుండెగాని అయిలయ్య, గౌడ సంఘం అధ్యక్షుడు పంజాల నర్సయ్య, వైశ్య సంఘం అధ్యక్షుడు మురారిశెట్టి మల్లేశం పలువురు నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

బీబీనగర్:మండల కేంద్రంలోని గురుకుల ఎస్సీ పాఠశాలలోని విద్యార్థినులకు హైదరాబాద్‌కు చెందిన వాయిస్ ఫర్ గర్ల్స్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం పలు అంశాలపై అవగాహన కల్పించారు. జీవన ప్రమాణాలు, నాణ్యమైన విద్య, రుతుక్రమ ఆరోగ్యం, ప్రాథమిక హక్కులు, అహింస, భద్రత, యుక్త వయసులో కావాల్సిన జ్ఞానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రూప, టీచర్స్, ఎన్‌జీఓ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప మహా పడి పూజ

రామన్నపేట : మండల కేంద్రంలోని శ్రీ సదాశివ ఆలయ ప్రాంగణంలో మంగళవారం హరిహరపుత్ర అయ్యప్పస్వామి మహా పడిపూజను కనుల పండువగా నిర్వహించారు. వేడుకలో పూజారి మఠం శేఖర్, జాల శేఖర్‌రెడ్డి, బెడరకోట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి

● మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

భువనగిరి : . కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. లగచర్ల ఘటనలో రైతులను అరెస్టు చేసిన జైలులో ఉంచడాన్ని ఖండిస్తూ మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బీరు మల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, ర్యాకల శ్రీనివాస్ పాల్గొన్నారు.



భువనగిరి : అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి



ఆలేరులో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు

రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం : మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

ఆలేరురూరల్ : వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో లగచర్ల రైతులపై అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని.. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ .. ఫార్మాసిటీ కంపెనీ ఏర్పాటు కోసం భూ సేకరణ చేస్తున్న సందర్భంగా లగచర్ల రైతులు తమ భూములు ఇవ్వమని ఆందోళన చేస్తున్న వారిపై కేసులు పెట్టి అక్కడున్న ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం భయభ్రాంతులకు గురిచేస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ, మండల అధ్యక్షులు పుట్ట మల్లేష్, గంగుల శ్రీనివాస్, కౌన్సిలర్లు బేతిరాములు, కందుల శ్రీకాంత్, మొగులుగాని మల్లెషం, క్యాసగల్ల అనసూయ, ఏసీరెడ్డి మహేందర్‌రెడ్డి, కుండె సంపత్, అయిల కృష్ణ, పూల శ్రవణ్, చింతకింది మురళి, పంతం కృష్ణ, జింకల రామకృష్ణ, జూకంటి ఉప్పలయ్య, కొలుపుల హరినాథ్, అంజన్‌కుమార్, స్వామి పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు : మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

చౌటుప్పల్ : రైతు వ్యతిరేక ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. లగచర్ల రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, నాయకులు గిర్కటి నిరంజన్, డిల్లీ మాధవరెడ్డి, కొత్త పర్వతాలు, ముప్పిడి శ్రీనివాస్, ఊడుగు మల్లేష్, ఎలువర్తి యాదగిరి, సుర్వి మల్లేష్, బాలరాజు, యోగానందం, మహేశ్వర్‌రెడ్డి, కృష్ణ, పరమేష్, వెంకటేష్, నర్సింహ, అతహర్‌పాషా, చాంద్‌పాషా, లింగేష్, మహేష్, జానీ, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు

అంబేద్కర్ విగ్రహానికి వినతి

భూదాన్‌పోచంపల్లి : లగచర్ల రైతులను కాపాడలని కోరుతూ బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ పాక వెంకటేశ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాటి సుధాకర్‌రెడ్డి, చిల్వేరు బాలనర్సింహ, కౌన్సిలర్ సామల మల్లారెడ్డి, మాధవరెడ్డి, గునిగంటి మల్లేశం, బాలచంద్రం, గోడ్కల ప్రభాకర్, బలరాం, కర్నాటి అంజమ్మ, గుండు రాజేశ్వరీ, చింతకింది కిరణ్, నర్సింహ, మహేశ్ పాల్గొన్నారు.

రైతులను జైలు నుంచి విడుదల చేయాలి

యాదగిరిగుట్ట: లగచర్ల రైతులను, వెంటనే జైలు నుంచి విడుదల చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి డి మాండ్ చేశారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు యాదగిరిగుట్ట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మదర్ డెయిరీ మాజీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ బూడిద సురేందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, నాయకులు మిట్ట వెంకటయ్య, గడ్డం చంద్రం, బండ రామస్వామి, ఆరె శ్రీధర్, భాస్కర్, బండి వాసు, గుణగంటి బాబురావు పాల్గొన్నారు.

మోత్కూరు : లగచర్ల రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారికి క్షమాపణ చెప్పి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను, మాజీ సర్పంచ్‌లు బయ్యని పిచ్చయ్య, తిరుమలేష్, మర్రి అనిల్‌కుమార్, శైలజ, పానుగుల్ల విష్ణు, పురుగుల మల్లయ్య, సామ పద్మారెడ్డి, బొడిగె శ్రీను, అమరేందర్, విద్యాసాగర్, యశ్వంత్, శ్రీను, మచ్చ గిరి, లక్ష్మణ్, ఇంద్రశేఖర్, శోభన్, శ్రీను, జంగ నరేష్, కళ్యాణ్, చంద్రమౌళి, రాజిరెడ్డి పాల్గొన్నారు.



చౌటుప్పల్ : అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

ఆత్మకూరు(ఎం): లగచర్ల రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరుతూ మండలంలోని సింగారం గ్రామంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ , బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు బాషబోయిన ఉప్పలయ్య యాదవ్, మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, సెక్రెటరీ జనరల్ పంజాల వెంకటేష్, మాజీ ఎంపీటీసీ పల్లెర్ల సత్యనారాయణ, అరుణ, విజయ్, సుంచు నాగరాజు, యాదగిరి, పెండెం పురుషోత్తం, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

బీబీనగర్: లగచర్ల రైతుల అక్రమ అరెస్టును ఖండిస్తూ బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు జైపాల్‌రెడ్డి, నరేంధర్‌రెడ్డి, ప్రభాకర్, మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి, నాయకులు బాలచందర్, దేవేందర్‌రెడ్డి, రవికుమార్, శంకర్, సంతోష్‌రెడ్డి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: లగచర్ల ఘటనలో రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని కోరుతూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య, అనంతుల జంగారెడ్డి, అంజిరెడ్డి, మల్లసిద్దులు, బొబ్బలి యాదిరెడ్డి, ఎండీ బురాన్, బొలగాని లక్ష్మీనారాయణ, బొట్ల ప్రశాంత్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : లగచర్ల ఘటనలో రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ అన్నారు. మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, బీఆర్‌ఎస్ నాయకులు సత్యం గౌడ్ , పూలపల్లి జనార్ధన్ రెడ్డి, దేవగిరి, వెంకట్‌రెడ్డి, ఏంలేదర్, నర్సిరెడ్డి, రవి, నరేష్, కిరణ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : లగచర్ల ఘటనలో రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరుతూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల వెంకట్ రెడ్డి, మొగుళ్ల శ్రీనివాస్, డేగల పాండరి, ఎండీ అఫ్రోజ్, వెంకటేష్, అయిటిపాముల ప్రభాకర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ మంగళవారం బీఆర్‌ఎస్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు మండలంలోని మల్యాల గ్రామంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పోలగొని వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, పెద్ది రెడ్డి మల్లారెడ్డి, కట్టా శ్రీకాంత్‌గౌడ్, బోనంకూర మల్లేష్, జూపల్లి భరత్‌కుమార్, కుక్కదువ్వు ఉపేందర్, రమేష్, పాండు, నర్సింహ, నగేష్ పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



మోత్కూరు : అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



యాదగిరిగుట్టలో..



బీబీనగర్‌లో..

త్రిఫ్ట్, నూలు సబ్సిడీ పథకాలను పునరుద్ధరించాలి

మోత్కూరు : చేనేత కార్మికులకు త్రిఫ్ట్, నూలు సబ్సిడీ పథకాలను పునరుద్ధరించాలని చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో చేనేత పరిశ్రమ పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. చేనేత పనిలో పూట గడవక చేనేత వృత్తిని వదిలి చాలా మంది కార్మికులు రోజువారీ కూలీలుగా పట్టణ ప్రాంతాలకు వలస వెళుతున్నారన్నారు. నూలుపై సబ్సిడీ త్రిఫ్ట్ పథకాలు నిలిచి పోయాయన్నారు. ప్రభుత్వం స్పందించి త్రిఫ్ట్, నూలు సబ్సిడీ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

ప్రిన్సిపాల్‌పై చర్య తీసుకోవాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న మహేష్

వలిగొండ : మండలంలోని లోతుకుంట ఆదర్శ పాఠశాల విద్యార్థులను ప్లాస్టిక్ పైపుతో కొట్టిన ప్రిన్సిపాల్ పై చర్య తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్ అన్నారు. మంగళవారం మండలంలోని లోతుకుంట ఆదర్శ పాఠశాల విద్యార్థులను కలిసి మాట్లాడారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అనేక మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్న ఉపాధ్యాయులు చేసే తప్పిదాల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. అనంతరం మండల విద్యాధికారి భాస్కర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వరుణ్ గౌడ్, సుద్దాల సాయి కుమార్, బూడిద సాయి చరణ్, గణేష్, బుగ్గ ఉదయ్, మనోజ్, అరుణ్, లింగస్వామి, దుర్గ, బాల్ నరసింహ, రవి, మధు పాల్గొన్నారు.

అసెంబ్లీ ముట్టడిని జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న శేపూరి నర్సింహా

చౌటుప్పల్ : ఎస్సీ వర్గీకరణపై సీఎం రేవంత్‌రెడ్డి తీరును నిరసిస్తూ ఈ నెల 19న చేపట్టిన అసెంబ్లీ ముట్టడిని జయప్రదం చేయాలని మాల మహానాడు జేఏసీ రాష్ట్ర అధికార ప్రతినిధి శేపూరి నర్సింహా అన్నారు. పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం జరిగిన మాల మహానాడు కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల జరిగిన మాదిగ గ్లోబల్ సమ్మిట్‌లో సీఎం మాట్లాడిన తీరుతో మాలల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. న్యాయపరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా వర్గీకరణను అమలు చేసే బాధ్యత తనదేనంటూ ప్రకటించడం తమను అవమానించడమేనన్నారు. ఈ సమావేశంలో మాల మహానాడు నాయకులు సాతిరి రమేష్, అనమల్ల నాగరాజు, కట్ట శంకర్, వల్లబోతు భాస్కర్, కాసమల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్లు దాఖలు

వలిగొండ : మండలంలోని వేములకొండ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు ఈ నెల 26 జరగనున్నాయి. ఎన్నికల అధికారి శ్రీనివాస్ మంగళవారం మత్స్యకార్మికుల నుంచి నామినేషన్లు స్వీకరించారు. అంబటి వెంకటేశం ప్యానెల్ నుంచి పదిమంది నామినేషన్లు అందజేశారు. నామినేషన్లు అందజేసిన వారిలో అంబటి వెంకటేశం, దీటి లక్ష్మయ్య, గన్నెబోయిన నర్సింహ, అంబటి చిన్న సత్తయ్య, గూడెల్లి రామకృష్ణ, పూస లక్ష్మయ్య, అంబటి యాదగిరి, అంబటి సత్తయ్య, అంబటి బాలమణి, అంబటి మల్లమ్మ తదితరులు ఉన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



రామన్నపేట : మాట్లాడుతున్న కట్ట సుధాకర్‌రెడ్డి

రామన్నపేట: బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నల్లగొండ ఎన్నికల ఇన్‌చార్జ్ కట్ట సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం రామన్నపేటలో జరుగుతున్న సభ్యత్వ నమోదును పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రధానమంత్రి మోదీ విధానాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. బూత్‌స్థాయిలో పార్టీని నిర్మాణం చేయాలన్నారు. సభ్యత్వ నమోదులో చురుగ్గా పాల్గొన్న వారికే పార్టీ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, మండలఅధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, జిల్లా కార్యదర్శి బండ మధుకర్‌రెడ్డి, వనం అంజయ్య, మండల కార్యదర్శి జంగిలి సత్యనారాయణ పాల్గొన్నారు.

బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

చౌటుప్పల్ : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామ బీజేపీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. 26వ బూత్ అధ్యక్షుడిగా బాతరాజు ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా పోలేపల్లి భాస్కర్, 27వ బూత్ అధ్యక్షుడిగా ఇటికాల దామోదర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి బోసి కృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో గుజ్జుల సురేందర్‌రెడ్డి, బత్తుల జంగయ్య, దాసోజు భిక్షమాచారి, కడారి అయిలయ్య, పర్నె అంజిరెడ్డి, పిల్ల బుచ్చయ్య, బత్తిని దాసు, రమనగోని నర్సింహ, ఊదరి రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆలేరును రెవెన్యూ డివిజన్ చేయాలి

ఆలేరురూరల్ : ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని రెవెన్యూ డివిజన్ పోరాట సాధన కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం డిమాండ్ చేశారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకొలేక ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పలేదన్నారు. డివిజన్ ఏర్పాటుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చొరువ చూపాలన్నారు. ఈకార్యక్రమంలో కోకన్వీనర్ ఆర్.జనార్ధన్, చెక్క వెంకటేష్, ఎండి సలీం, కళ్లెపు అడివయ్య, సత్యం, బేతి కృష్ణ, హరిపంగ రవి, మంచన మల్లేషం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పసుపునూరి వీరేశం

పోటీ పరీక్షలు విద్యార్థుల నైపుణ్యానికి దోహదం



ప్రశంసా పత్రాలతో విద్యార్థులు

భువనగిరి: పోటీ పరీక్షలు విద్యార్థుల నైపుణ్యానికి దోహదం చేస్తాయని కరస్పాండెంట్ డాక్టర్ సూర్యనారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని జీనియస్ హైస్కూల్‌లో మంగళవారం తమిళనాడు రాష్ట్రానికి చెందిన నోబుల్ ఎడ్యుకేషన్ సెంటర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ కాంపిటేషన్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో రాణించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పడాల శ్రీనివాస్, ప్రిన్సిపల్ స్వర్ణలత, ఏఓ రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థికి సన్మానం

భువనగిరి : మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో తెలంగాణ గణితం ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి టాలెంట్ టెస్టులో మండలంలోని నందనం గ్రామానికి చెందిన అందె ప్రసాద్ పాల్గొని ప్రథమ బహుమతి గెలుచుకున్నారడు. మంగళవారం గ్రామానికి చెందిన మండల అదర్శ రైతుల అధ్యక్షుడు మొలుగు లక్ష్మయ్య విద్యార్థి ప్రసాద్‌ను శాలువతో సన్మానించారు. నాగోల్ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న ప్రసాద్ టాలెంట్ టెస్టులో ప్రథమ స్థానం సాధించి గ్రామానికి పేరు తీసుకరావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి ప్రతాప్‌రెడ్డి, అందె కృష్ణ, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడిని అధిగమిస్తే ఉత్తమ ఫలితాలు సాధించొచ్చు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అనిల్

భూదాన్‌పోచంపల్లి : ఒత్తిడిని అధిగమిస్తే ఉత్తమ ఫలితాలు సాధించొచ్చని బ్రదర్ అనిల్, సిస్టర్ సోమేశ్వరీ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హార్ట్ ఫుల్‌నెస్ ఎక్సీ రీయన్స్ లైఫ్స్ పొటెన్షియల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒత్తిడిని అధిగమించడానికి ప్రతిరోజు ధ్యానం, యోగా అలవాటు చేసుకోవాలన్నారు. భయంతో కాకుండా ఇష్టపడి చదివి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాస్తే విజయం సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి. సురేశ్ రెడ్డి, స్టూడెంట్ కౌన్సిలర్ ఎ.సంతోష్‌కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్లు సాయివర్ధన్, జ్యోతి, రాజారమేశ్, అధ్యాపకులు రాజేశ్వేరమ్మ, శివశంకర్, వెంకట్‌రెడ్డి, వెంకటేశం, మంజుల తదితరులు పాల్గొన్నారు.

39వ సారి రక్తదానం చేసిన కురుమేటి నవీన్



రక్తదానం చేస్తున్న నవీన్

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల గ్రామానికి చెందిన మాతృదేవోభవ-పితృదేవోభవ వ్యవస్థాపక అధ్యక్షుడు కురుమేటి నవీన్ రక్త దానం చేశారు. నార్కట్‌పల్లిలోని కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మోత్కూరు మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన యాదమ్మకు బీ పాజిటివ్ రక్తం అవసరం కాగా మంగళవారం నవీన్ నార్కట్‌పల్లిలోని కామినేని ఆస్పత్రికి వెళ్లి రక్త దానం చేశారు. రక్తదానం చేసిన నవీన్‌ను పలువురు అభినందించారు.

పంచాయతీ కార్మికుల అరెస్టు

ఆత్మకూరు(ఎం): తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతి కార్మికులు తలపెట్టిన ఇందిరాపార్కు వద్ద ధర్నా కార్యక్రమానికి తరలివెళ్లకుండా మంగళవారం పలువురు పంచాయతీ కార్మికులను ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో గ్రామ పంచాయతి కార్మికులు కూరెల్ల కిష్టయ్య, నోముల స్వామి, తాల్లపెల్లి నర్సయ్య, స్వామి, కిష్టయ్య పాల్గొన్నారు.

బేజాడి కుమార్ అరెస్ట్

యాదగిరిగుట్ట రూరల్: నిరుద్యోగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ అసెంబ్లీ వద్ద శాంతియుత నిరసన తెలపడానికి వెళ్తున్న పీవైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్‌ను మంగళవారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపై విడిచిపెట్టారు.

సేవాలాల్ మహారాజ్ జయంతి రోజున సెలవు ప్రకటించాలి



వినతిపత్రం అందజేస్తున్న సంతోష్‌నాయక్

భువనగిరి : సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి రోజును ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కోరుతూ లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిలకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బంజార జీవితాలను జాగృతం చేసిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి రోజును ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో శ్రీహరినాయక్,నరేష్, లింగనాయక్ ,శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ బృందానికి సహకరించాలి

ఆత్మకూరు(ఎం): గ్రామాల్లో పర్యటించనున్న ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ బృందాలకు ప్రతిఒక్కరూ సహకరించాలని ఎంపీడీఓ రాములు నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ పనులపై నిర్వహించనున్న సామాజిక తనిఖీపై జరిగిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. 2023 మార్చి నుంచి 2024 ఎప్రిల్ వరకు ఈజీఎస్ కింద జరిగిన రూ. 3.36కోట్ల పనులపై సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న తెలిపారు. సమావేశంలో ఎంపీఓ ఎ. లోకేశ్వర్‌రెడ్డి, ఏపీఓ బి. రమేష్, గంగరాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ రాములు నాయక్

మతసామరస్యాన్ని చాటుకున్న ముస్లింలు



అన్న ప్రసాద వితరణలో పాల్గొన్న ముస్లింలు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రానికి చెందిన పలువురు ముస్లింలు మంగళవారం అయ్యప్పమాలధారులకు అన్న వితరణ చేసి మతసామరస్యాన్ని చాటుకున్నారు. మండల కేంద్రానికి చెందిన అజీమ్, అఫ్జల్, జమాల్, జాంగీర్, షానూర్, అడ్డు, వసీం షానూర్, అబ్బాస్‌లు మండల కేంద్రంలో అయ్యప్ప మాల ధరించిన వారి అన్న ప్రసాద వితరణ చేశారు. మత సామరస్యాన్ని చాటుకున్న ఆ యువకులను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు రమేష్, పాండు, ప్రశాంత్, అనిల్, వెంకన్న, అంజయ్య తదితరులు ఉన్నారు.